# కృష్ణాజిల్లా
# తేజోమూర్తులు



జవహర్‌లాల్ గుత్తికొండ

# తేజోమూర్తులు

**వ్యాస సంకలనము**
**జవహర్‌లాల్ గుత్తికొండ**

హౌస్ నెం.72, శిల్పా బృందావన్ కాలనీ,
కూకట్ పల్లి, ఉషాముళ్ళపూడి రోడ్డు, హైదరాబాదు – 72
ఫోన్. 040 – 23164072, సెల్. 98857 69395

జవహర్‌లాల్

తేజోమూర్తులు

ప్రథమ ముద్రణ - 2012

ప్రథమ ముద్రణ హక్కులు

ప్రతులు - 1000

వెల - రూ.

డిటిపి & డిజైనింగ్

డి. నాగలక్ష్మి

జ్యోతి తడికమళ్ళ

ప్రతులకు

విశాలాంధ్ర

నవోదయ

ఎ.మె.స్కో

ముద్రణ

# నా మాట

1986 నవంబర్ 1న టాంక్‌బండ్ మీద మహామహుల విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి నటసార్వభౌముడు శ్రీ నందమూరి తారక రామారావు గారు చేసిన ప్రసంగం స్ఫూర్తిగా తీసుకొని ఈ పుస్తకం ప్రారంభించాను.

గత నూరు, నూటయాభై సంవత్సరాల కాలంలో ఎంతో మంది మహామహులు జన్మించి జాతికి పథనిర్దేశం చేశారు. మానవత్వపు విలువలను జాగృతం చేశారు. తరతరాలుగా గౌరవం పొందుతున్న జాతి చరిత్రను, సంస్కృతిని, దేశభక్తిని పునరుద్దీపితం చేశారు. వారిలో ఎంతోమంది కృష్ణాజిల్లా వారూ ఉన్నారు. వారు కూడా తాము పుట్టిన జాతికి, భాషకు ప్రాంతానికి గొప్ప పేరు తీసుకువచ్చారు. అటువంటి మహామహులను, జాతిరత్నాలను సంగ్రహంగా పరిచయం చేయాలనేదే ఈ గ్రంథం ధ్యేయం. నూరుగురు విశిష్టవ్యక్తుల జీవిత చిత్రణ సంపుటి ఈ పుస్తకం. ఎందరో సాహితీ ప్రియులు వివిధ పత్రికలలో వ్రాసిన వ్యాసాలను సేకరించి ఈ పుస్తకానికి అనుకూలంగా కొద్దిపాటి మార్పులు, చేర్పులు చేసి కూర్చటమైనది. ఇందులో ఆయా ప్రముఖులు, ఆయా కాలాలలో తమ విశిష్టతను తమ ప్రత్యేకతను ఏ విధంగా వెల్లడించింది, చరిత్ర, భాష, సంస్కృతి, మతం, ఆధ్యాత్మిక సేవ, స్వాతంత్ర్యోద్యమం, సమసమాజ స్థాపనకు పోరాటాలు, ఉద్యమాలు, సంఘ సంస్కరణకు ఉద్యమాలు..... ఇలా వివిధ రంగాలలో వారు చేసిన కృషి రేఖా మాత్రంగా విశ్లేషించడమైనది.

మహామహుల గూర్చి సంఘం ఎంతగా ఆకృష్టమైతే ఆ సంఘంలో, ఆ జాతిలో, అంతగా నాగరికత, క్రమశిక్షణ నెలకొంటుంది. అందుకే ఆ మహామహులను జాతిజనులు గౌరవించాలి, అనుసరించాలి. ఈ పుస్తకం చదివిన పాఠకులు మాకు తెలిసిన వారి గురించి లేదుకదా అని నిరాశపడవచ్చు. అది సహజం కూడా. కావాలని ఏ మహానుభావుణ్ణి విస్మరించలేదు. తగినంత సమాచారం లేక ఇందులో చేర్చలేదు.

ఇందులోని ఏ వ్యక్తి గురించైనా సమాచార లోపం ఉంటే మన్నించి మాకు తెలియపరచవలసిందిగా మనవి చేస్తున్నాను.

**జవహర్‌లాల్ . . . . .**

# విషయక్రమం


| | |
|---|---|
| కృష్ణామండల చరిత్ర | 01 |
| అక్కినేని నాగేశ్వరరావు | 10 |
| ఎం.ఆర్. అప్పారావు | 14 |
| డా॥ అట్లూరి సత్యనాథం | 15 |
| అయ్యదేవర కాళేశ్వరరావు | 17 |
| బందా కనకలింగేశ్వరరావు | 18 |
| ఘంటసాల బలరామయ్య | 20 |
| భువనచంద్ర | 22 |
| చంద్ర రాజేశ్వరరావు | 25 |
| దుగ్గిరాల గోపాలకృష్ణయ్య | 27 |
| దుక్కిపాటి మధుసూదనరావు | 28 |
| డాక్టర్ ఈడ్పుగంటి రాఘవేంద్రరావు | 30 |
| ఘంటసాల వెంకటేశ్వరరావు | 32 |
| గోపీచంద్ త్రిపురనేని | 36 |
| గొర్రెపాటి వెంకట సుబ్బయ్య | 39 |
| గొట్టిపాటి బ్రహ్మయ్య | 41 |
| గూడవల్లి రామబ్రహ్మం | 43 |
| త్రిపురనేని హనుమాన్ చౌదరి | 47 |
| వి.బి. రాజేంద్రప్రసాద్ | 49 |
| జస్టిస్ జాస్తి చలమేశ్వర్ | 54 |
| కె. ఎల్. రావు | 55 |
| కడారు నాగభూషణం | 57 |
| కాకాని వెంకటరత్నం | 59 |
| డా. కాకర్ల సుబ్బారావు | 62 |

| | |
|---|---|
| కావూరి కుటుంబరావు | 65 |
| కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు | 67 |
| కమలాకర కామేశ్వరరావు | 71 |
| కొల్లు పాపయ్య చౌదరి | 73 |
| కొమర్రాజు లక్ష్మణరావు | 74 |
| కోగంటి గోపాలకృష్ణయ్య | 76 |
| డా॥ కోనేరు రామకృష్ణారావు | 77 |
| జి.వి.కృపానిధి | 79 |
| తెన్నేటి హేమలత | 81 |
| ఎర్నేని లీలావతీదేవి | 83 |
| మధుసూదనరావు వీరమాచనేని | 85 |
| మహారధి త్రిపురనేని | 89 |
| మాలతీచందూర్ | 92 |
| మల్లాది రామకృష్ణశాస్త్రి | 95 |
| ముక్త్యాల రాజా వాసిరెడ్డి | 98 |
| ముట్నూరి కృష్ణారావు | 101 |
| డా॥ నాగేశ్వరరావు వేగె | 104 |
| నాగభూషణరావు దాసరి | 106 |
| నార్ల వెంకటేశ్వరరావు | 108 |
| నార్ల తాతారావు | 111 |
| డా॥ నందమూరి తారకరామారావు | 113 |
| నవోదయ రామమోహనరావు | 124 |
| నండూరి రామమోహనరావు | 128 |
| నిర్మలమ్మ గుత్తికొండ | 131 |
| డా॥ నోరి దత్తాత్రేయుడు | 133 |
| నూతన్ ప్రసాద్ | 136 |

| | |
|---|---|
| పి.వి.దాసు | 138 |
| పరచూరి సోదరులు | 140 |
| పరుచూరి హనుమంతరావు | 143 |
| పిన్నమనేని కోటేశ్వరరావు | 146 |
| పెండ్యాల నాగేశ్వరరావు | 148 |
| సూరపనేని లక్ష్మీపెరుమాళ్ళు | 151 |
| డా. పింగళి లక్ష్మీకాంతం | 153 |
| పింగళి వెంకయ్య | 155 |
| డా. పి.సి.రావు | 157 |
| పర్వతనేని బ్రహ్మయ్య | 160 |
| ప్రభాకరశాస్త్రి వేటూరి | 161 |
| ప్రకాశరావు కె. ఎస్. | 162 |
| రఘుపతి వెంకటరత్నం నాయుడు | 163 |
| రామోజీరావు చెరుకూరి | 165 |
| డా.ఎస్.వి.రామారావు | 167 |
| జాలాది రాజారావు | 169 |
| యస్.వి.రంగారావు | 171 |
| రంగయ్యనాయుడు గద్దె | 175 |
| రావినూతల సువర్ణా కన్నన్ | 176 |
| ఋష్యేంద్రమణి | 178 |
| జైహింద్ సత్యం | 180 |
| కైకాల సత్యనారాయణ | 182 |
| శోభన్‌బాబు | 185 |
| ఎ.వి.సుబ్బారావు | 188 |
| పి. సూరిబాబు | 190 |
| సూరిభగవంతం | 192 |

| | |
|---|---|
| స్వామి వి.ఎస్.ఆర్. | 194 |
| టంగుటూరి సూర్యకుమారి | 196 |
| తమ్మారెడ్డి సత్యనారాయణ | 198 |
| తమ్మారెడ్డి కృష్ణమూర్తి | 201 |
| తాతినేని ప్రకాశరావు | 205 |
| త్రిపురనేని రామస్వామి చౌదరి | 207 |
| వడ్డెర చండీదాస్ | 212 |
| వెంకటేశ్వర్లు ఉప్పలపాటి | 214 |
| డా॥ వాసిరెడ్డి నారాయణరావు | 217 |
| వెంకట కృష్ణారావు మండలి | 218 |
| వెంకట్రామయ్య చింతా | 220 |
| వెంకటరత్నం నాయుడు ఆచంట | 222 |
| వెంకయ్య నాయుడు రఘుపతి | 224 |
| వెంపటి సత్యం | 226 |
| వెంపటి చిన సత్యం | 229 |
| వేటూరి సుందరరామమూర్తి | 231 |
| వేదాంతం రాఘవయ్య | 236 |
| వేణుగోపాలరావు తుమ్మల | 237 |
| వేణుగోపాలరావు కొమ్మూరి | 239 |
| విశ్వనాథ సత్యనారాయణ | 240 |
| యద్దనపూడి సులోచనారాణి | 243 |
| యార్లగడ్డ శివరామప్రసాద్ (చల్లపల్లిరాజా) | 247 |
| డా॥ యార్లగడ్డ బాలగంగాధర రావు | 248 |
| యార్లగడ్డ వెంకటకృష్ణారావు | 251 |
| డా॥ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ | 254 |
| సంకలనకర్త పరిచయము | 257 |

జవహర్‌లాల్

# కృష్ణా మండల చరిత్ర

**పూ**ర్వపు కృష్ణా జిల్లా (మండలము) అతి విశాలమై బెజవాడ నుండి తూర్పు గోదావరి వరకు ఉండేది. బందరు, శ్రీకాకుళము, కళ్ళేపల్లి, మోపిదేవి, అయిలూరు, బెజవాడ, ఘంటసాల, గుడివాడ, ఎలకుర్రు, అంగలూరు, నందిగామ, జగ్గయ్యపేట, కైకలూరు, నరసాపురం ముఖ్య స్థలములు. పరిపాలనా సౌకర్యము కొరకు జిల్లాను అయిదు బోర్డులుగా విభజించడం జరిగినది. అవి

1. బెజవాడ బోర్డు
2. గుడివాడ బోర్డు
3. బందరు బోర్డు
4. నర్సాపురము బోర్డు
5. ఏలూరు బోర్డు

19వ శతాబ్దము ప్రారంభంలో ఈ జిల్లా ఆదాయము 11,89,752 రూ.లుగా ఉండేది. మచిలీపట్నం నందు ఆంధ్రజాతీయ కళాశాల, సెంట్రలు బ్యాంకు ఉండేవి. బ్యాంకు మూలధనము 6, 996 రూ. సభ్యులు 75 మంది. 13 ఉన్నత విద్యాలయములు, 2375 ప్రాథమిక విద్యాలయములు గలవు.

పంచములకై (హరిజనులకు) కొన్ని ప్రత్యేక విద్యాలయములు గలవు. విద్యావ్యాప్తికి ఆనాడు సం.నకు సుమారు 5 లక్షలు వ్యయము చేయబడినట్లు తెలియుచున్నది.

## కృష్ణా జిల్లా పరిణామం

ప్రథమాంధ్ర రాజ్యాన్ని స్థాపించిన శాతవాహనుల ప్రథమ రాజధాని కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళం. ఇది కృష్ణా నది ఒడ్డున వున్నది. తూర్పు దేశాలలో వర్తక వ్యాపారాలు సాగించిన భారతీయులలో మొదటివారు ఆంధ్రులు కళింగులు. ఆంధ్రుల ప్రథమ ఖండాంతర వాణిజ్య కేంద్రాలయిన ఘంటసాల, గూడూరు రేవులు యీ జిల్లాలోనివే. కృష్ణానదీ ముఖద్వార సమీపాన వున్నవే.

క్రీ. పూ. మూడవ శతాబ్దం చివరి భాగంలో అశోకుని మరణానంతరం శాతవాహనాంధ్రులు మౌర్య సామ్రాజ్యాన్ని ధిక్కరించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. శ్రీకాకుళాన్ని రాజధానిగా చేసుకుని రాజ్యాన్ని పాలించారు. ఒకప్పటి రాజధాని నగరం నేడు కుగ్రామంగా నిలచివున్నది. ఇది విజయవాడకు 35 మైళ్ల దూరంలో వుంది. శాతవాహనుల కాలంలో నిర్మించబడిన ఆంధ్రవిష్ణువు దేవాలయం యిచ్చటనే నేటికీ నిలిచి వుంది.

## ఆంధ్రవిష్ణువు దేవాలయం

ఆంధ్రవిష్ణువు దేవాలయాన్ని గూర్చి బ్రహ్మాండ పురాణంలో ఒక కథ వుంది. ఈ కథ ననుసరించి శాతవాహనులకు ముందు యీ ప్రాంతాన్ని పాలించుచున్న నిశంభుడనే నాగరాజును ఆంధ్రవిష్ణువు అనే శాతవాహనాంధ్రవీరుడు సంహరించి రాజ్యాన్ని స్థాపించాడట. తరువాత వచ్చిన శాతవాహన రాజులు ఆంధ్రవిష్ణువు నొక వీరునిగను, అవతార మూర్తిగను పరిగణించి శ్రీకాకుళంలో ఆంధ్రవిష్ణువు పేరిట దేవాలయం నిర్మించి వుండవచ్చు. శ్రీకాకుళం కొద్ది సంవత్సరాల వరకు మాత్రమే రాజధానిగ వున్నది. తరువాత ధాన్యకటకం రాజధాని అయినది. శ్రీకాకుళం యిప్పుడు వైష్ణవ క్షేత్రం విలసిల్లుతున్నది.

## నాగరాజులు

శాతవాహన వంశస్థాపకుడైన శాతవాహనుడీ ప్రాంతంలో రాజ్యం నెలకొల్పక పూర్వం యక్షరాజైన కుబేరకుడు కృష్ణాజిల్లాలో కొంతప్రాంతాన్ని పరిపాలించుతుండేవాడని శాసనాలవల్ల తెలుస్తుంది. యక్షరాజు కుబేరకుడు, శాతవాహనుడి తండ్రి దీపకర్ణి మహారాజునకు సమకాలికుడై వుండాలి. యక్షులు ఆంధ్రదేశంలో నేడు జక్కులనబడుచున్న తెగవారికి పూర్వీకులని చరిత్రకారుల వూహ. బౌద్ధగాథలను బట్టి చూస్తే యక్షులకు పూర్వము సర్పారాధకులైన నాగులనే ద్రావిడజాతివారు యీ ప్రాంతాన్ని పాలించినట్లుగ తెలుస్తున్నది.

## విదేశ వ్యాపారం : ఓడ రేవులు

శాతవాహనులు క్రీస్తు పూర్వం రెండు వందల సంవత్సరాలు, క్రీస్తు తరువాత రెండు వందల సంవత్సరాలకు పైగా ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. శాతవాహన రాజుల కాలంలో ఆంధ్రలో నౌకా వ్యాపారం అభివృద్ధి చెందింది. గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి విదేశ వ్యాపారానికి గొప్ప ప్రోత్సాహమిచ్చారు. ఈ రాజు క్రీ.శ. 174–203 మధ్య కాలంలో పరిపాలించాడు. క్రీ.శ. రెండవ శతాబ్దం నాటికే ఆంధ్రదేశం యీ జిల్లాలోని ఘంటసాల,

గూడూరు, అవనిగడ్డ రేవుల ద్వారా విదేశవ్యాపారం సాగించుతుండేది. ఘంటసాల గూడూరు ఓడరేవుల నుండి నూలు బట్టలు, అద్దకపు బట్టలు అతిసన్నని రవసెల్లాలు, వజ్రములు; రోము; ఇటలీ, బర్మా, చైనా, సయాం, తూర్పు సముద్రతీర దేశాలకు ఎగుమతి అవుతుండేవి. ఆనాడు దేశంలో వర్తకం రెండు ప్రధాన మార్గాలగుండా జరుగుతుండేదట. అందులో ఒక రాజమార్గం బందరు నుండి హైద్రాబాదు మీదుగా, శాతవాహనుల కాలంలో కొంతకాలం రాజధానిగ వున్న మహారాష్ట్రంలోని పెఠానీ నగరం, నాసిక్ నగరాల మీదుగ పశ్చిమ తీరస్థరేవు పట్టణమైన బ్రోచ్ నగరాన్ని కలుపుతుండేదట.

పెరిప్లసు, టాలెమీ అనే పాశ్చాత్యుల రచనలనుబట్టి మచిలీపట్టణము, ఘంటసాల, గూడూరు నౌకా వ్యాపార కేంద్రములుగ వున్నట్లు తెలుస్తున్నది.

## బౌద్ధ స్తూపాలు

శాతవాహనులకు ముందే ఆంధ్రదేశంలో బౌద్ధ మతం వ్యాపించింది. ఆంధ్రదేశంలో ఆ కాలాన నిర్మించబడ్డ బౌద్ధ స్థూపాలు నేటికీ కుప్పతిప్పలుగా కనబడతాయి. జగ్గయ్యపేట, నందిగామ, గుంటుపల్లి, గుడివాడ, ఘంటసాలలో స్తూపాలు కనబడతాయి.

నాగార్జునుని కాలంలో ఘంటసాలలో పెద్ద బౌద్ధారామముండేది. నాగార్జునకొండ శాసనములో యిది 'కంటకశైల' సంఘారామముగ పేర్కొనబడింది. క్రీ.శ. మొదటి శతాబ్దం నాటి బౌద్ధస్థూపమొకటి యిక్కడ వున్నది. ఇంతటి చక్కని స్తూపము దక్షిణ దేశంలోనే లేదంటారు. క్రీ.పూ. మూడవ శతాబ్దం నాటి కాలభైరవ సరస్వతీ విగ్రహ మొకటి వుంది. ఈ విగ్రహంలో ఆంధ్రుల శిల్ప చాతుర్యము ఉట్టిపడుతుంటుంది. ఈ శిల్పం మొహంజదారో శిల్పాన్ని పోలినదని చారిత్రకుల అభిప్రాయం.

నౌకావ్యాపారాన్ని, శిల్పాన్నీ యీ విధంగా పోషించిన శాతవాహన రాజ్యం క్రీ.శ. మూడవ శతాబ్దం మొదటి భాగంలో పతనమైంది. అప్పుడు కృష్ణా ప్రాంతం అర్ధశతాబ్దికాలం ఇక్ష్వాకుల పాలనలో వుంది. మూడవ శతాబ్దం మధ్యన పల్లవులు అధికారంలోకి వచ్చారు. కృష్ణకు ఉత్తరాన చిన్న చిన్న స్వతంత్ర రాజ్యాలు తలెత్తాయి.

## బృహత్పలాయనుల రాజధాని

ఈ స్వతంత్ర రాజులలో బృహత్పలాయన లొకరు. బృహత్పలాయన రాజ్యాన్ని స్థాపించిన జయవర్మ రాజధాని దివితాలూకాలోని కోడూరు గ్రామం. ఆ రోజులలో ఈ ప్రాంతం "కూడూరు హారమని" వ్యవహరించబడేది. ఈ కూడూరే దివి తాలూకాలోని నేటి కోడూరు. ఇక్కడ ప్రాచీన శిథిలాలు విస్తారంగా బయటపడుతున్నాయి.

బృహత్ఫలాయన రాజ్యం యిరవై సంవత్సరాలు మాత్రమే సాగింది. పల్లవుల బలహీనత నాధారముగ చేసికొని దామోదరవర్మ అనే ఆనంద గోత్రీకరాజు కృష్ణకు ఉభయతీరములందున్న ప్రదేశాన్నాక్రమించాడు. ఇతని పరిపాలన స్వల్పకాలం మాత్రమే సాగింది. నాల్గవ శతాబ్ద ప్రారంభమున శాలంకాయన రాజులు ఆనంద గోత్రీకుల నణచి, వారి యధీనమున నున్న కృష్ణకు ఉత్తరాన వున్న భాగాన్ని ఆక్రమించారు. శాలంకాయనులు కృష్ణా-గోదావరీ ప్రాంతాన్నంతా జయించి పెదవేగి రాజధానిగ ఒక శతాబ్దం రాజ్యపాలన చేశారు.

క్రీ.శ. 5వ శతాబ్దం మొదటి అర్ధభాగంలో శాలంకాయనుల అధికారాన్నంత మొందించి రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నవారు విష్ణు కుండినులు. ఏడవ శతాబ్దం మొదటి భాగందాకా వీరు పరిపాలించారు.

## కనకదుర్గ గుడి

విష్ణుకుండిన రాజులలో కడపటి రాజైన మూడవ మాధవవర్మ గొప్ప చక్రవర్తి. బెజవాడలోని కనకదుర్గ కొండపైన, మొగల్రాజపురంలోని గుహాలయాలను తొలిపించినది విష్ణుకుండిన రాజులే. విష్ణుకుండినుల కాలానికి బౌద్ధమతము పూర్తిగ క్షీణదశలో వుంది.

## ఇంద్రకీలాద్రి గుహాలయం

ఇంద్రకీలాద్రిపైననే అర్జునుడు తపస్సు చేసి పాశుపతాస్త్రాన్ని పొందాడని పురాణ గాథ. ఇంద్రకీల పర్వతాన్నే కనకదుర్గ కొండ అని కూడా అంటున్నారు. ఈ గుహాలయంలో చాలా భాగం శిధిలమైంది. ఒక్క గుహాలయం మాత్రం చెడకుండా నిల్చి వుంది.

బెజవాడ దగ్గర మొగల్రాజపురంలోని గుహాలయాలలో మూడు భాగాలుగా నటరాజ విగ్రహం, ఒక వినాయకుని విగ్రహం, శక్తి విగ్రహం, శైవశృంగి భృంగుల విగ్రహాలు వుండేవి.

చాళుక్య చక్రవర్తి రెండవ పులకేశి, విష్ణుకుండినరాజు మాధవర్మను ఓడించి వేంగిదేశాన్ని జయించి క్రీ.శ. 618లో తనకు తమ్ముడైన కుబ్జవిష్ణువర్ధనుని పాలకునిగ నియమించుటతో కృష్ణాజిల్లా ప్రాంతం వేంగీ చాళుక్యుల రాజ్యంలో చేరింది.

## బెజవాడ జైన, బౌద్ధాలయాలు

ఆ రోజులలో బెజవాడ జైన, శైవమతాలకు కేంద్రంగా వుండేది. బెజవాడలో రెండవ అమ్మరాజు (క్రీ.శ.945-970) జైనమతాభిమానియైన చామకాంబ అనే ఆమె ప్రోత్సాహముచే సర్వలోకాశ్రమ జనాలయాన్ని నిర్వహించడమేగాక, దానికనేక దానాలు

చేశాడు. గుణగ విజయాదిత్యుని సేనానియైన పండరంగని మునిమనుమడైన దుర్గరాజు బెజవాడలోనే కటకాభరణ జైనాలయాన్ని కట్టించాడు. 'నరేంద్ర మృగరాజు' బిరుదాంకితుడైన రెండవ విజయాదిత్యుడనే (క్రీ.శ. 770-806) చాళుక్యరాజు బెజవాడలోనే సమస్త భువనాశ్రమ శైవదేవాలయాన్ని కట్టించారు. రెండవ అమ్మరాజు దీనికి కూడ దానంచేశాడు.

## యుద్ధమల్లుని శాసనం

యుద్ధమల్లుని బెజవాడ శాసనమని చెప్పబడే శాసనమీ తూర్పు చాళుక్య రాజుల నాటిదే. యుద్ధమల్లుడు క్రీ.శ. 927-934 మధ్య వేంగి రాజ్యాన్ని పాలించాడు. యుద్ధమల్లుడి శాసనాన్ని బట్టి ఆ రోజులలో గుంటూరు జిల్లా చేబ్రోలు నుండి బెజవాడవరకు ఒక పెద్ద యాత్ర ఏటా జరిగేదట. ఏటా జరిగిన ఆ యాత్రలలో వచ్చిన ఒక భక్తుడు బెజవాడలోని కుమారస్వామి ఆలయాన్ని కట్టించాడని తెలుస్తున్నది.

తూర్పు చాళుక్యుల పాలన అంతమై 12వ శతాబ్దంలో కృష్ణాజిల్లా వెలనాటి చోడుల రాజ్యంలో చేరిపోయింది. వెలనాటి చోడులు చోళచాళుక్యుల సామంతులు. వెలనాటి చోడుల కాలంలోనే విజయవాడలో శైవ పండితత్రయంలోని శ్రీపతి పండితుడు వుండేవాడు.

వెలనాటి చోడుల కాలంలో ప్రబలిన అరాచకాన్ని అవకాశంగా తీసుకుని విజయవాడ, గుడిమెట్ల రాజధానులు చాగి వంశంవారు కృష్ణాజిల్లాలో కొంత ప్రాంతాన్ని పాలించారు. ఇది 12వ శతాబ్దంలో కాకతీయుల వశమైంది. మహమ్మద్ బీన్ తుగ్లక్ సైన్యాల ధాటిముందు 1323లో కాకతీయ రాజ్యం పతనమైంది. ప్రతాపరుద్రుడు ఢిల్లీ సుల్తానుల ఖైదీ అయ్యాడు.

## కొండపల్లె కోట

కాకతీయుల అనంతరం ఢిల్లీ సుల్తానుల పారద్రోలి స్వతంత్ర రాజ్యాలు ఏర్పరచినవారిలో రెడ్డిరాజులు ముఖ్యులు. కృష్ణాజిల్లా రెడ్డిరాజుల రాజ్యభాగమైంది. కొండపల్లెలో నిర్మించబడ్డ దుర్గం, కొండవీటి రాజ్యస్థాపకుడైన ప్రోలయ వేమారెడ్డి కట్టించినదే, సంగమ వంశంలో కడపటి రాజైన విరూపాక్ష దేవరాయలు పాలించుచున్న కాలంలో ఒరిస్సా గజపతులు విజృంభించి కొండపల్లి దుర్గాన్ని ఆక్రమించి దానిని వారి రాజ్య దక్షిణపు పొలిమేరగా చేసుకున్నారు.

కృష్ణదేవరాయలు 1515లో ఉత్తరాంధ్ర దేశ విజయయాత్రకు బయలుదేరి కృష్ణానది ఒడ్డున యుద్ధానికి తలపడిన ఒరిస్సా గజపతుల నోడించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1170**

* * *

**Read other books of Jawaharlal Guthikonda @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Jawaharlal+Guthikonda&id=315**